క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం



తహసీల్దార్‌కు నీరు అందిస్తున్న ఎంపీడీఓ రవీందర్

కామేపల్లి: వేసవిలో ప్రజలకు దాహార్తి తీర్చేందుకు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీఓ రవీందర్ మంగళవారం ప్రారంభించారు. వేసవి ముగిసే వరకు చలివేంద్రాన్ని కొనసాగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్రీరాణి, ఆర్‌ఐ సక్రు, ఎంపీఓ ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శులు పాల్గొన్నారు.

లైన్‌మెన్ దివస్ వేడుకలు



లైన్‌మెన్లతో టౌన్ డీఈ రామారావు, అధికారులు

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం ఎన్పీడీసీఎల్ సర్కిల్ వ్యాప్తంగా మంగళవారం లైన్‌మెన్ దివస్ వేడుకలు జరిగాయి. సంస్థలో క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందిని ఆయా విభాగాల అధికారులు, ఉద్యోగులు అభినందిస్తూ సన్మానించారు. పలు విభాగాలు, సెక్షన్లు, డివిజన్లలో కార్మికులతో ప్రతిజ్ఞ వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం డివిజన్ పరిధిలో డివిజనల్ ఇంజనీరు నంబూరి రామారావు మాట్లాడుతూ.. లైన్‌మెన్లు సంస్థ నిర్వహణలో కీలకమన్నారు.

పీఆర్‌టీయూ సంబురాలు

కామేపల్లి: ఖమ్మం–వరంగల్–నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పింగళి శ్రీపాల్‌రెడ్డి విజయం సాధించడం పట్ల మండల టీఎస్ పీఆర్‌టీయూ ఆధ్వర్యాన సంబురాలు నిర్వహించారు. మంగళవారం కొమ్మినేపల్లి ప్రాథమిక పాఠశాలలో మండల పీఆర్‌టీయూ సంఘం నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు పి.రాములు మాట్లాడగా.. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వెంకన్న, అసోసియేషన్ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బాలాజీ, జిల్లా కార్యదర్శి హరిప్రసాద్, జైభ, పవన్, మున్నా, మాలిక, కుమారి, వనిత, సాంబశివరెడ్డి పాల్గొన్నారు.

10న మరో మిలియన్ మార్చ్

ఖమ్మంరూరల్: రాష్ట్రంలో ఉద్యమకారులకు గత దశాబ్ద కాలంగా జరుగుతున్న అన్యాయాలకు నిరసనగా ఈ నెల 10న హైదరాబాద్‌లో మరో మిలియన్ మార్చ్ నిర్వహించనున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య తెలిపారు. మండలంలోని ఆటోనగర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యమకారులకు న్యాయం జరగకపోవడంతోనే ఈ మార్చ్ తలపెట్టినట్లు పేర్కొన్నారు. ఉపేందర్, ఎం.వెంకటేశ్వర్లు, రామయ్య, అంజయ్య, భిక్షం , రామస్వామి, కేతయ్య పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

నేలకొండపల్లి: మండలంలోని మోటాపురం గ్రామానికి చెందిన సీతారావమ్మ ఇటీవల మృతి చెందగా ఆమె భర్త ముత్తయ్యకు మంగళవారం రూ.46వేల చెక్కును అందించారు. స్థానిక పోస్టాఫీస్‌లో బీమా కల్గిఉండడంతో చెక్కు అందించినట్లు పోస్టాఫీస్ సిబ్బంది తెలిపారు.

ఇంటర్ పరీక్షా కేంద్రాల పరిశీలన

తిరుమలాయపాలెం: మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల, తిరుమలాయపాలెం కేజీబీవీ విద్యాలయాలలో పరీక్షలు జరగనున్న నేపథ్యాన మంగళవారం ఆయా కేంద్రాలను మండల ఎస్‌ఐ కూచిపూడి జగదీష్ పరిశీలించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున పరీక్షా కేంద్రాల పరిసరప్రాంతాల్లో ఎవరూ తిరగొద్దన్నారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	16	బచ్చలికూర	3
వంకాయ	24		20
బెండకాయ	54	పాలకూర	3
పచ్చిమిర్చి	30		20
కాకర	58	చుక్కకూర	3
బోడ కాకర	120		20
బీర	54	తోటకూర	3
దొండ	48		20
పొట్లకాయ	40	గోంగూర	4
చిక్కుడు	68		20
గోరుచిక్కుడు	54	మెంతికూర	3
క్యాబేజీ	20		20
క్యాలీఫ్లవర్	30	కొత్తిమీర	1
ఆలుగడ్డ	24		40
చామగడ్డ	48	పుదీన	1
క్యారెట్	26		25
క్యాప్సికం	46	–ఖమ్మం వ్యవసాయం	

అనీ్నటిని అధిగమించేలా..

అధికారులతో సమీక్ష..

రాబోయే రోజుల్లో నగరంలో మంచినీటి సరఫరాలో ఇబ్బందులు కలగకుండా చూసేందుకు అధికారులు సమాయత్తమయ్యారు. దీనిలో భాగంగా మంగళవారం కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య పబ్లిక్ హెల్త్, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమయ్యారు. షెడ్యూల్ ప్రకారం నీటిని డివిజన్లకు విడుదల చేయాలని, నగరంలోని అన్ని చేతిపంపులు, బోర్ మోటార్లు, బావులను సిద్ధం చేసి ఉంచాలని అన్నారు. ఏఏ డివిజన్‌లలో నీటి సమస్య ఎక్కువగా ఉంటుందో ముందుగానే గుర్తించి, సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్‌ఈ రంజిత్, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న కమిషనర్ అభిషేక్ అగస్త్య

వేసవిలో తాగునీటి సమస్యలపై దృష్టి

- చేతి పంపులు, బోర్లకు మరమ్మతులు
- నీటి లభ్యతలేని ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా సరఫరా
- వృథా కాకుండా ముందస్తు ప్రణాళికలు
- అధికారులతో సమీక్షించిన కమిషనర్

ఖమ్మంమయూరిసెంటర్: రోజురోజుకు ఎండ తీవ్రత పెరుగుతుండడంతో ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా కేఎంసీ అధికారులు ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ప్రస్తుతం పాలేరు, మున్నేరులో నీటి లభ్యత ఉండడంతో మరో 46 రోజుల పాటు నగర ప్రజలకు సరిపడా నీటిని సరఫరా చేయొచ్చు. ఈనేపథ్యాన సరఫరా నీటిని వృథా చేయకుండా చేపట్టాల్సిన పనులపై కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య మంగళవారం పబ్లిక్ హెల్త్, ఇంజనీరింగ్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూగర్భ జలాలు అడుగంటిన ప్రాంతాలతో పాటు పైపులైన్ లేని ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసే అంశాలపై చర్చించారు.

చేతి పంపు, బోర్లపై దృష్టి..

నగరంలో ఉన్న చేతి పంపులు, బోర్ మోటార్‌లపై అధికారులు దృష్టి సారించారు. డివిజన్లలో ఎక్కడెక్కడ చేతిపంపులు, బోర్లు ఉన్నాయో గుర్తించి వాటి పనితీరును పరిశీలించారు. మొత్తం 78 బోర్ మోటార్లు ఉండగా.. అన్ని పని చేస్తున్నట్లు గుర్తించారు. అత్యవసర సమయాల్లో వీటిని వినియోగించాలని నిర్ణయించారు. ఇక నగరంలో 559 చేతి పంపులు ఉండగా.. 50 చేతి పంపులు మరమ్మతులకు గురికాగా వీటిని వినియోగంలోని తెచ్చేలా చర్యలు చేపడుతున్నారు. ప్రతీ చేతిపంపు, బోర్ మోటార్లు పనిచేసేలా చూడాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

షెడ్యూల్ ప్రకారం నీటి సరఫరా..

నగరంలో మంచినీటి సరఫరాలో సమస్యలు తలెత్తకుండా, నీరు వృథా కాకుండా ఒక ప్రణాళిక ప్రకారం ప్రజలకు నీటిని అందించేందుకు అధికారులు దృష్టి సారించారు. కొన్ని ప్రాంతాల్లో ప్రతి రోజు నీటిని సరఫరా చేస్తుండగా.. మరికొన్ని ప్రాంతాల్లో రోజు విడిచి రోజు సరఫరా జరుగుతుంది. ఇక నుంచి ట్యాంకులు నింని వాటి నుంచి డివిజన్లకు సరఫరా చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందులో వైస్సార్‌కాలనీ, కేసీఆర్ టవర్స్, ఎల్‌బీనగర్, కవిరాజ్‌నగర్, శ్రీనగర్, గొల్లగూడెం ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. కేఎంసీ పరిధిలో 10 వాటర్ ట్యాంకర్లు ఉండగా.. అవసరాన్ని బట్టి మరో 10 నుంచి 20 ట్యాంకర్లను అద్దెకు తీసుకునే యోచనలో ఉన్నారు.

డివిజన్లలో పర్యటన..

ఖమ్మంమయూరిసెంటర్: ఇంజనీరింగ్ విజిట్‌లో భాగంగా కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య మంగళవారం నగరంలో పర్యటించారు. ఈ సందర్భంగా క్లాక్ టవర్ ఏర్పాటుకు స్థలాన్ని, ఇల్లెందు క్రాస్‌రోడ్డులో ఫుట్‌పాత్‌లను పరిశీలించారు. ఆక్రమించిన వారికి నోటీసులు జారీ చేయాలని, ఆక్రమణలను తొలగించాలని డీఆర్‌ఎఫ్ బృందాన్ని ఆదే శించారు. ఈమేరకు ఇల్లెందు క్రాస్ రోడ్ నుంచి జెడ్పీసెంటర్ వరకు డివైడర్, రోడ్డును ఆక్రమించి నిర్వహిస్తున్న దుకాణాలు, పండ్ల వ్యాపారుల తోపుడుబండ్లని తొలగించారు. అనంతరం 5వ డివిజన్‌లో మోడల్ అంగన్‌వాడీ సెంటర్ పనులను పరిశీలించి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

అభిప్రాయ సేకరణ పూర్తి చేయాలి..

స్వచ్ఛ సర్వేక్షణ్ 2025లో భాగంగా ప్రజల అభిప్రాయ సేకరణ చేపట్టామని, ఈ కార్యాచరణ త్వరగా పూర్తయ్యేలా పనిచేయాలని కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య పేర్కొన్నారు. మంగళవారం కేఎంసీ కార్యాలయంలో ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్, సానిటరీ సూపర్‌వైజర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరంలో చెత్తను తగ్గించేందుకు చర్యలు చేపట్టడంతో పాటు నగర ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. sbmur&ban.org/feedback వెబ్‌సైట్‌లో అభిప్రాయాలు తెలపాలన్నారు.

పన్నులు కట్టకుంటే సీజ్ చేయండి..

ఖమ్మంఅర్బన్: ఇంటి పన్నులు, నల్లా పన్నులు కట్టని వారికి నోటీసులు ఇచ్చి నిబంధనల మేరకు సీజ్ చేయాలని కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆదేశించారు. మంగళవారం నగరంలోని 10వ డివిజన్ ఇందిరానగర్ సెంటర్‌లో రెవెన్యూ కలెక్షన్ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లను ఆయన సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు ఎన్ని రెడ్ నోటీస్ ఇచ్చారు.. ఎన్ని సీజ్ చేశారనే వివరాలపై ఆరా తీశారు. పూర్తి వివరాలను సాయంత్రం కల్లా తెలపాలని ఆదేశించారు.

సింథటిక్ ట్రాక్ ఏర్పాటుకు చర్యలు

ఖమ్మం స్పోర్ట్స్: నగరంలోని సర్దార్‌పటేల్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ నిర్మాణానికి అన్ని విధాలాకృషి చేస్తున్నామని ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ ఆగస్త్య హామీ ఇచ్చారు. మంగళవారం కమిషనర్ చాంబర్‌లో ఆయనను రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కె.సారంగపాణి, ఖమ్మం ఉమ్మడి జిల్లా బాధ్యులు మందుల వెంకటేశ్వర్లు, కె.మహీధర్, ఎండీ షఫీక్ అహ్మద్‌లు కలిసి వినతి అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనెల 9న టెండర్లకు పిలిచేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతకు ముందు జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యాన నిర్వహించిన సమావేశంలో డీవైఎస్‌ఓ టి.సునీల్ కుమార్‌రెడ్డి త్వరలోనే సింథటిక్ ట్రాక్ నిర్మాణం ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ కోచ్ ఎండీ గౌస్, సంఘం సభ్యులు కృష్ణయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మోదీ విధానాలతో ఆర్థిక భారం



సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వరరావు

ఖమ్మంమయూరిసెంటర్: నూతన ఆర్థిక విధానాలు ఫలితంగానే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకాయని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు ఆరోపించారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ బ్యాంకు సంస్కరణలను మోదీ ప్రభుత్వం వేగవంతంగా అమలు చేస్తుందని, ఫలితంగా ప్రజలపై ఆర్థిక భారాలు పెరుగుతాయన్నారు. దేశంలో మతోన్మాదం విపరీతంగా పెరిగిందని, వీటన్నిటిపై రాబోయే కాలంలో పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యాన ఆందోళనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్, నాయకులు ఎం.ఏ జబ్బర్, ఎస్.నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, మీరా సాహెబ్, బోడపట్ల సుదర్శన్, పి.నాగసులోచన, వజీనేపల్లి శ్రీనువాసురావు తదితరులు పాల్గొన్నారు.

రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం



మాట్లాడుతున్న దుర్గాప్రసాద్, పక్కన రాయల

ఖమ్మంవన్‌టౌన్: సీతారామ ప్రాజెక్టును పూర్తిచేసి కాంగ్రెస్ రైతు పక్షపాతి ప్రభుత్వమని నిరూపించుకుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డిభవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావుతో కలిసి మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే కాక అభివృద్ధి చేస్తుందన్నారు. రైతాంగానికి సాగునీరు అందించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుచ్చకాయల వీరభద్రం, మొక్కా శేఖర్‌గౌడ్, బొడ్డు బొందయ్య,హుస్సేన్, షేక్ రషీద్, అంజనీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

‘ఉపాధి’ పనులను పరిశీలించిన ఎంపీడీఓ



మునిగేపల్లిలో పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

కూసుమంచి: మండలంలోని మునిగేపల్లి, జుజుల్‌రావుపేట గ్రామాల్లో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను మంగళవారం ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి పరిశీలించారు. కూలీలతో మాట్లాడి మస్టర్లను తనిఖీ చేసి పనుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కూలీలకు ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఆయా గ్రామాల్లోని వన నర్సరీలను పరిశీలించి మొక్కల సంరక్షణపై సూచనలు చేశారు. ఎంపీఓ రాంచందర్, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

విశ్వాసానికి ప్రతీక ఉపవాస దీక్ష



మాట్లాడుతున్న బిషప్ ప్రకాష్

ఖమ్మంరూరల్: దేవుని పట్ల అచంచల విశ్వాసానికి ప్రతీక ఉపవాస దీక్ష అని, ఇందుకు ఉపవాస దీక్షలు క్రైస్తవులు అచరిస్తున్నట్లు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్‌సీఎం బిషప్ సగిలి ప్రకాష్ తెలిపారు. మంగళవారం కరుణగిరి చర్చిలో ఉపవాస దీక్షలపై జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 40 రోజుల పాటు ఉపవాస దీక్ష ఆచరించడంతో పాటు ప్రతీ విశ్వాసి విధిగా దానధర్మాలు చేసి, ప్రార్థనలు నిర్వహించాలని తెలిపారు. తోటి వారిపట్ల శాంతితో మెలగాలన్న ఆవశ్యకతను లెంట్‌డేస్ చాటి చెబుతున్నాయన్నారు.

టీషర్టుల పంపిణీ

ఖమ్మం స్పోర్ట్స్: నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో మంగళవారం రన్నర్స్ క్లబ్ ఆధ్వర్యాన రన్నర్స్ క్లబ్‌తో పాటు క్రీడాకారులకు టీషర్టులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దార ప్రసాద్, సీఐలు బాలకృష్ణ, బెల్లం సత్యనారాయణ, అథ్లెటిక్స్ కోచ్ ఎండీ గౌస్, క్లబ్ బాధ్యులు తోమాటు శ్రీనివాస్, పిల్లి రాజు, గోపి, ఇబ్రహీం, అన్వేష్, కృష్ణ, దేవేందర్, ఎస్‌ఐ వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు..

ఖమ్మం మామిళ్లగూడెం: 36వ డివిజన్ కార్పొరేటర్, వాసవీక్లబ్ అధ్యక్షుడు పసుమర్తి రాంమోహన్ ఆధ్వర్యాన బుధవారం ఖమ్మంలో విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు, స్కేళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుకు తన సాయం అందిస్తానని పేర్కొన్నారు. అనంతరం ఉమెన్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అరుణ్ కుమార్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడగా.. కార్యక్రమంలో వాసవీ క్లబ్ కార్యదర్శి కృష్ణమోహన్, వ్యాపారవేత్త సత్యనారాయణ, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు వినోద్, మనోజ్, మహేష్, త్రినాథ్, సంగీత్, సింధు, పూజిత, శ్రీలత, శ్రీజ, స్వాతి, భవాని, పూజిత, నిత్య, మౌనిక, శరణ్య, తదితరులు పాల్గొన్నారు.

బీవీకే ట్రస్ట్‌లో ఉచిత టైలరింగ్ శిక్షణ

ఖమ్మం మామిళ్లగూడెం: బోడేపూడి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యాన మహిళలకు ఉచిత కుట్టు మిషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బీవీకే ట్రస్ట్ జనరల్ మేనేజర్ వై.శ్రీనివాసరావు, ఇన్‌స్ట్రక్టర్ పి.ప్రమీల తెలిపారు. ఖమ్మం మంచికంటి మీటింగ్ హాల్ మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ప్రదర్శనతో పాటు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడమే ధ్యేయంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. తొలుత మహిళలకు గేమ్స్ నిర్వహించారు. రిటైర్డ్ అధ్యాపకులు గోవిందరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పి.ఝాన్సీకుమారి, జి.శ్రీదేవి, విజయలక్ష్మి, సామినేని నాగేశ్వరరావు, శ్రావణి, మణి, అంజని, షాహిదా, రజని, కవిత, శిరీష, వెంకట్రావు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

- టూవీలర్ మెకానిక్‌కు..



ఆర్థిక సాయం అందిస్తున్న యూనియన్ బాధ్యులు

ఖమ్మంఅర్బన్: ఖమ్మం పట్టణానికి చెందిన టూవీలర్ మెకానిక్ మాలేటు విజయ్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురికాగా మంగళవారం ఖమ్మం కార్పొరేషన్ టూవీలర్ మెకానిక్ యూనియన్ తరఫున రూ.10 వేల ఆర్థిక సహాయం అందించినట్లు అధ్యక్షుడు వంగాల కొండలరావు తెలిపారు. గత పదేళ్లుగా మెకానిక్ వృత్తిలో కొనసాగుతున్న విజయ్ యూనియన్‌లో సభ్యత్వం కల్గి ఉండడంతో సాయం అందించినట్లు తెలిపారు. మెకానిక్‌లు తట్టుకోనూరి బ్రహ్మచారి, లింగన్న, బోయిన మురళి, బుల్లెట్ అన్వర్, బల్లి నాగేశ్వరరావు, గద్దం నరేష్, శరత్, తదితరులు పాల్గొన్నారు.

- విద్యార్థిని ఫీజుకు..

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం 37వ డివిజన్‌కు చెందిన వంగవీటి నరసింహారావు కుమార్తెకు బీజేపీ జిల్లా నాయకుడు పరిశ రామ్మోహన్, ఆయన సతీమణి ఆధ్వర్యాన రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. బుధవారం డివిజన్‌లో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న క్రమంలో తన కుమార్తెకు ఫీజు కట్టలేని పరిస్థితిలో ఉన్నానని కోరగా.. స్పందించి సాయమందించారు. బీజేపీ నాయకులు పసుమర్తి సంతోష్, ధారా శ్యామ్, వల్లాల విశ్వేశ్వరావు, నర్మదా తదితరులు పాల్గొన్నారు.

లా సెక్రటరీకి వినతి



వినతిపత్రం ఇస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

ఖమ్మం లీగల్: ఈనెల ఒకటిన ఖమ్మం బార్ అసోసియేషన్ న్యాయవాది తాళ్లూరి దిలీప్ ఆధ్వర్యాన 35 బీఎన్‌ఎస్‌ఎస్/44 ఏ సీఆర్‌పీసీ సెక్షన్ సవరణపై చేపట్టిన చర్చ గోష్టికి సంబంధించిన తీర్మానాలను ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ అధ్యక్షుడు వై.కొండల్‌రెడ్డి, బార్ అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాస్‌తో కలసి మంగళవారం సెక్రటేరియట్‌లోని లా సెక్రటరీ తిరుపతికి వినతి పత్రం అందజేశారు.ఈ అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ కమిటీ కన్వీనర్ తాళ్లూరి దిలీప్‌చౌదరి, మాజీ పబ్లిక్ ప్రాసెక్యూటర్ పసుపులేటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సీపీఎం సర్వే



సమావేశంలో మాట్లాడుతున్న బషీరుద్దీన్

తిరుమలాయపాలెం: గ్రామాల్లో ప్రజాసమస్యలపై సీపీఎం ఆధ్వర్యాన సర్వే నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా నాయకుడు షేక్ బషీరుద్దీన్ అన్నారు. మంగళవారం తిరుమలాయపాలెంలోని గజ్జల వెంకటయ్య భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 10 నుంచి ఇంటింటికి సర్వే చేపట్టి సమస్యల పరిష్కారం కోసం మండల కేంద్రాల్లో భారీ ధర్నాలు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి శ్రీను, నాయకులు అంగిరేకుల నరసయ్య, నాగేశ్వరరావు, పద్మనాభుల సుధాకర్, వశపొంగు వీరన్న, రవి, నాగేశ్వరరావు, మట్ట సుధాకర్, బాలు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



డీఐఈఓకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ఏఐఎస్‌ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి కార్యదర్శి ఇటికల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సమస్యలపై ఏఐఎస్‌ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యాన డీఐఈఓ రవిబాబుకు వినతిపత్రం అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.కాగా, పరీక్షలు హాజరయ్యేందుకు ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు రవాణా సౌకర్యం కోసం 81061 46993, 96666 80674 నంబర్లను సంప్రదించాలన్నారు. వినతి అందించిన వారిలో జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ నాగుల మేర, శివ నాయక్, వంశీ, గోపి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్ల ముందస్తు అరెస్ట్

నేలకొండపల్లి: అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా మంగళవారం స్థానిక పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. మినీ అంగన్‌వాడీలకు పెంచిన వేతనాలు అమలు చేయాలని, అప్‌గ్రేడ్ చేసిన వాటికి వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ టీచర్లు ఉమ, కుమారి, లక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

చట్టబద్ధత కల్పించాలి




మాట్లాడుతున్న ఆనందరావు

నేలకొండపల్లి: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎంఎస్‌పీ జాతీయ నాయకుడు వంగూరి ఆనందరావు డిమాండ్ చేశారు. మండలంలోని గువ్వలగూడెంలో మంగళవారం నిర్వహించిన మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో ఆయన మాట్లాడారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా చట్టబద్ధతను సీఎం రేవంత్‌రెడ్డి కల్పించేలా బాధ్యత తీసుకోవాలని కోరారు. అమరువీరుల ఆశయాలకు అనుగుణంగా వర్గీకరణ సాధిస్తామని పేర్కొన్నారు. సంఘం నాయకులు మాదాసు వెంకన్న, సిరిపురపు బొందయ్య, బోయిన కృష్ణ, వంగూరి బంగారు, వీరబాబు, కె.శ్రీనాథ్, నాగరాజు, చుక్కయ్య, పుల్లయ్య, సాయమ్మ, తిరపమ్మ, అలివేలు, కోటమ్మ, నాగమ్మ, ధనమ్మ పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందన

ఖమ్మం సహకారనగర్: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన 7వ పారా బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థిని ఎస్‌కె.అస్మారుహి ప్రతిభ చాటి గోల్డ్‌మెడల్ సాధించినట్లు నిర్మల్ హృదయ్ పాఠశాల కరస్పాండెంట్ సాంబశివారెడ్డి, డైరెక్టర్ సుధాకర్‌రెడ్డిలు తెలిపారు. మంగళవారం విద్యార్థిని జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ తుంబూరు సునీల్‌రెడ్డి అభినందించారన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు ఎ.పద్మజ, శ్రావణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ, సీఐ

కామేపల్లి: పండితాపురం గ్రామంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి హెచ్చరించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో పండితాపురం శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవ కమిటీ సభ్యులకు ప్రత్యేక కౌన్సెలింగ్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడొద్దని, అల్లర్లకు పాల్పడే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై సాయికుమార్ పాల్గొన్నారు.

సన్మానాలు..


- టీజేఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు..



సన్మానిస్తున్న కమిటీ బాధ్యులు

ఖమ్మం మామిళ్లగూడెం: ఇటీవల నూతనంగా ఎన్నికైన టీజేఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ సర్దార్‌హుస్సేన్, బట్టు రాజేందర్ నాయక్‌లను బుధవారం ఖమ్మంలో తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యాన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారుల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చేలా ప్రొఫెసర్ కోదండరాం కృషి చేయాలని కోరారు. గుంటి పుల్లయ్య, తీగల రాములు, పకృతి, షేక్ ఫక్రుద్దీన్, పెదపాక విజయలక్ష్మి, లక్ష్మీకాంతమ్మ, ఉల్లంగి పద్మ, అశోక్ సింగ్ పాల్గొన్నారు.

- విద్యుత్ ఎస్‌ఈకి..



సన్మానిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం ఎన్పీడీసీఎల్ సర్కిల్ ఎస్‌ఈగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఐ.శ్రీనివాసాచారిని సంస్థ ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. సంఘ ప్రతినిధులు కిరణ్ చక్రవర్తి, హీరాలాల్, శ్రీధర్, రామారావు, రామకృష్ణ, రవి, పద్మ, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

స్త్రీ టీ స్టాల్ ప్రారంభం

కూసుమంచి: ఐకేపీ ఆధ్వర్యాన మండలంలోని అగ్రహారం సమీపంలో ఖమ్మం–సూర్యాపేట జాతీయ రహదారి పక్కన జీవన జ్యోతి మండల సమాఖ్య ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి స్త్రీ టీ స్టాల్‌ను మంగళవారం మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం తిరుమలరావుతో పాటు పలువురు సీసీలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.